# పురుషసూక్తము

మంత్ర పుష్పము

మూలతాత్పర్యానువాదయుక్తము

36

## చర్ల గణపతిశాస్త్రి

1-00

## ఓమ్ శ్రీ సాయినాథాయ నమః

### ప్రార్థన

ఓమ్. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్. సర్వ విఘ్నోపశాంతయే

### గాయత్రీమంత్రము

ఓమ్ భూర్భువస్సువః
ఓమ్ తత్ సవితుః వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి
ధియో యో యో నః ప్రచోదయాత్,

భూలోక భువర్లోక సువర్లోకములు ఓంకారరూపములు. ఎవరు మా బుద్ధులను ప్రేరేపించుచున్నాడో అటువంటి సూర్యభగవానుని [భగవంతుని] శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానింతుము.

### మృత్యుంజయ మంత్రము

త్రియంబకం యజామహే
సుగంధిం పుష్టివర్ధనం
ఉర్వారుకమివ బంధనాత్
మృత్యోః ముక్షీయ మాఽమృతాత్

సుగుణము లనే సుఖాలను గలిగి పుష్టిని వర్ధిల్లచేయు ఈశ్వరుని పూజింతుము. ముదిరినుండి దోసకాయను వలె ఆయీశ్వరుడు చావునుండి అమృతమునకై పూగా నన్ను ముక్తుని చేయుగాక. (పై మంత్రములు ప్రాణాయామ పూర్వకముగ సరిగా జపింప వలెను.)

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓమ్

హరిః ఓమ్

# పురుష సూక్తః

సహస్ర శీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్
స భూమిం విశ్వతో వృత్వా. అత్యతిష్ఠద్దశాంగుళమ్॥

దేవుఁడు వేలకొలఁది తలలుగలవాఁడు. వేలకొలది కన్నులుగల వాఁడు. వేల పాదములు గలవాఁడు. అతఁడు భూమియందంతట వ్యాపించి పది యంగుళములు మాత్రమె యున్నవాఁడు. హృదయ ప్రదేశమునుబట్టి పది యంగుళములని చెప్పఁబడెను. 1

పురుష ఏవేదగ్ం సర్వమ్, యద్భూతం యచ్చ భవ్యమ్
ఉతామృతత్వస్యేశానః యదన్నే నాతిరోహతి॥

ఆదియంతయు దేవుఁడే. అతఁడు అమృతత్వమునకుఁ బ్రభువు, అతఁడె అన్నముచే జగద్రూపమైన బాహ్య రూపమును పొందెను 2

ఏతావానస్య మహిమా, అతోజ్యాయాగ్ంశ్చ పూరుషః
పాదోఽస్య విశ్వాభూతాని, త్రిపాదస్యామృతం దివి॥

ఇతని మహిమ అంత గొప్పది. ఆ మహిమకంటెను పురుషుండు గొప్పవాఁడు. సర్వభూతములను ఇతని నాల్గవ భాగమగు పాదము ఇతని మూఁడవపాదము ఆకాశమున అమృతరూపమై యున్నది 3

హరి ఓమ్

ఓమ్

# పురుష సూక్తము

పురుషుండు వేనవేల్ శిరము లుండెడివాఁడు
వేలకన్నులవాఁడు వేలపదములవాఁడు
అతఁడెల్ల భూమిని నావరించియుఁ గూడఁ
బదియంగుళమ్ములే వ్యాపించి యున్నాఁడు ౧

ఇది యంతయును గూడ నీపరమ పురుషుండె
భూతము భవిష్యత్తు కానరునది యాతండె
మఱియు నమృతత్వంబునకు నీశుఁడాతండె
అన్నంబుచేఁ బ్రపంచాకారమును బొందె ౨

ఈ యాతమాహాత్మ్య మీక్షింప నింతటిది
అంత కంటెను బురుషుఁడెంతయో యుత్తముఁడు
అతని నాల్గవ పాద మఖిల భూతము లగును
అమరాఁడు పాదంబు లమృతమై దివి నొప్పు ౩

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః, పాదోఽస్యేహాభవత్పునః
తతో విష్వఙ్వ్యక్రామత్, సాశనానశనే అభి

ఆ మూఁడు పాదములుగల పురుషుఁడు సంసారమును దాటి యుత్కృష్టుఁడై యుండెను. మరల ఇతని కొంత యంశము మాయతో సృష్టి సంహారములతోఁగూడియుండెను అది చేతనా చేతన రూపమైనది అంతట దేవులు జంతువులు, పక్షులు, మొదలగు రూపముల వ్యాపించెను. 4

తస్మాద్విరాడజాయత విరాజో అధిపూరుషః
స జాతో అత్యరిచ్యత, పశ్చాద్భూమిమథో పురః॥

అదిలో పురుషునినుండి బ్రహ్మాండము పుట్టెను. ఆ బ్రహ్మాండము పైని పరమాత్మ దేహాభిమానియగు పురుషుండుగ పుట్టెను. పుట్టి ఆ బ్రహ్మాండముకంటె వేఱుగనుండి భూమిని దేవతిర్యగాది శరీరము లను సృజించెను. 5

యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞ మతన్వత
వసంతో అస్యాఽఽసీదాజ్యమ్, గ్రీష్మ ఇధ్మః శరద్ధవిః॥

ఈ పురుష రూపమైన హవిస్సుతో ఎప్పుడు దేవతలు యజ్ఞము చేసిరో అప్పుడు ఈ యజ్ఞమునకు వసంతఋతువు నేయిగను వేసవిఋతువు సమిధగను శరదృతువు హవిస్సుగను అయ్యెను. 6

సప్తాస్యాఽఽసన్ పరిధయః త్రిః స ప్త సమిధః కృతాః
దేవాయద్యజ్ఞం తన్వానాః అబధ్నన్ పురుషం పశుం।

ఈ యజ్ఞమునకు గాయత్రి మొదలగు ఛందస్సులేడును ఎల్లలు 12 నెలలు, 6 ఋతువులు 3 లోకములు, 1 సూర్యుఁడు ఈ 21 సమిధలు ప్రజాపతి ప్రాణేంద్రియ రూపదేవతలు యజ్ఞము చేయఁదలఁచినవారై యా పురుషునినె యజ్ఞపశువుగ భావించిరి. 7

ఆమూఁడు పాదంబు లలరారు పురుషుండు
ఈ జగ మతనిది యొంటి యుత్కృష్టుఁడగు
అంశతని పాదమే యిందుఁ బుట్టియుఁ గిట్టి
జంగమ స్థావరాద్యంగమై వ్యాపించె 4

ఆపురుషునుండి బ్రహ్మాండ కాండము పుట్టె
బ్రహ్మాండ కాండంబు తనయుని నా పురుషుఁడె
దేహాభిమానియై వ్యష్టి జీవుఁడుగఁ బుట్టి
పృథ్వి వెలుఁగ నుండి భువియు మేనుల గాంచె 5

అంతఁ బురుషాకారమైనట్టి హవిసుతో
దేవతలు యజ్ఞంబు గావించి యున్నారు
ఈ యజ్ఞకు వసంతము వాజ్యమైయుండె
సమిధ గ్రీష్మంబయ్యె, శరదృతువు హవిసయ్యె 6

ఈ యజ్ఞమునకెల్ల ఏడు ఛందస్సులగు
నెలలు పన్నెండు ఋతువు లయిదు త్రిజగములు
నాగ సూర్యుఁడియిరువ దొక్కటియు సమిధలగు,
దేవతలు యజ్ఞంబు గావింప పశువట్టి
యా పురుషు గావించి రల యజ్ఞపశువుగా 7

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః
తేన దేవా అయజన్త, సాధ్యా ఋషయశ్చ యే ॥

ఆ యజ్ఞ సాధనమైన అగ్నిదర్భల ముందు పుట్టిన పురుషుని మానసయజ్ఞమున ప్రోక్షించిరి. ఆ పురుష పశువుతో దేవతలను సృష్టి సాధన యోగ్యులగు నింద్రాది దేవతలను మంత్రద్రష్టలగు ఋషులును మానస యజ్ఞమును జేసిరి. 8

తస్మాద్యజ్ఞాత్సర్వహుతః, సంభృతం పృషదాజ్యం
పశూగ్ంస్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్ ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే ॥

సర్వాత్మకుండగు పురుషుండు హవిస్సుగాఁగల యాయజ్ఞము నుండి దధ్యాజ్యాది భోగ్యవస్తువులు ఎక్కువగాఁ బుట్టెను. వాయువు ఆధారముగాఁ గలిగి అరణ్యమందు, గ్రామములందు నుండు పశువులను ఆ పురుషుండు పుట్టించెను. 8

తస్మాద్యజ్ఞాత్సర్వహుతః ఋచః సామాని జజ్ఞిరే
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజుస్తస్మాదజాయత ॥

సర్వాత్మకుండగు పురుషుండు హవిస్సుగాఁగల యాయజ్ఞము నుండి ఋక్కులు, సామములు, గాయత్రి మొదలగు ఛందస్సులు పుట్టెను. యజుస్సులు దానినుండి పుట్టెను. 10

తస్మాదశ్వా అజాయన్త, యే కే చోభయాదతః
గావో హ జజ్ఞిరే తస్మాత్తస్మాజ్జాతా అజావయః ॥

ఆ యజ్ఞమునుండి గుఱ్ఱములు, పైక్రింద దంతములుగల గాడిదలు మొదలగునవియుఁ బుట్టెను. దానినుండి గోవులు పుట్టెను దానినుండి మేకలు గొఱ్ఱెలు పుట్టెను. 11

I

సకలంబునకు మున్నె జనియించు నా పురుషు
యజ్ఞ సాధనముగా నా దేవతలు సాధ్యు
లాఋషులు ప్రోక్షించి యా శివ పురుషుతో 8
మానస యజ్ఞంబు మరి చేసియున్నారు.

అఖిలమూర్తి పురుషుండు హవిసుగా నొప్పారు
నీయజ్ఞమున నుండి యమరె భోగ్య వస్తువులు
వాయువే దేవతగ గలుగు ప్రాణులు పశువులు 9
గ్రామంబులందుండు ప్రాణులున్ మరిపుట్టె

అఖిలమూర్తి పురుషుండే హవిసుగా నొప్పారు
నీ యజ్ఞమున నుండి ఋక్సామములు పుట్టె
అందు గాయత్ర్యాది ఛందములును పుట్టె 10
అందుండి యజుస్సులను నావిర్భవం బయ్యె

అందుండి గుఱ్ఱములు ప్రాదుర్భవించెను మరి
పయి క్రింద దంతములు గల జంతువులు పుట్టె
ఆ యజ్ఞమున నుండి యావులును మరిపుట్టె 11
అందె మేకలు గొఱ్ఱె లావిర్భవము పొందె

యత్పురుషం వ్యదధుః, కతిధా వ్యకల్పయన్
ముఖంకిమస్య కౌ బాహూ కా ఊరూ పాదా వుచ్యేతే॥

ఎప్పుడు ప్రాణాది దేవతలు పురుషుని సంకల్పముతోఁ సృష్టించిరో యప్పుడు ఎన్ని విధములుగా సంకల్పించిరి. ఈ ప్రజాపతికి ముఖమేది ఏవి, బాహువులు ఏవి తొడలు ఏవి పాదములు అని చెప్పఁబడును. 12

బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్, బాహూరాజన్యః కృతః।
ఊరూతదస్య యద్వైశ్యః, పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

ఈ ప్రజాపతికి బ్రాహ్మణుఁడు ముఖము బాహువులుగా క్షత్త్రియుఁడు చేయఁబడెను. ఈ ప్రజాపతికి వైశ్యుఁడు తొడలుగాఁ జేయఁబడెను. పాదములవలన శూద్రుఁడు పుట్టెను. 13

చంద్రమా మనసోజాతః చక్షోః సూర్యో అజాయత
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయు రజాయత॥

ఆ పరమ పురుషుని మనస్సునుండి చంద్రుఁడు పుట్టెను అతని కంటినుండి సూర్యుఁడు పుట్టెను. అతని ముఖమునుండి యింద్రుఁడు అగ్నియుఁ బుట్టిరి. అతని ప్రాణమునుండి వాయువు పుట్టెను. 14

నాభ్యా ఆసీదంతరిక్షం. శీర్ష్ణోద్యౌః సమవర్తత
పద్భ్యాంభూమి ర్దిశశ్శ్రోత్రాత్, తథాలోకాగ్ం అకల్పయన్॥

ఆ పరమ పురుషుని నాభినుండి యాకాశము పుట్టెను. శిరము నుండి ద్యులోకము పుట్టెను. అట్లు లోకములను గల్పిరి. 15

వేదాహమేతం పురుషం మహాంతం ఆదిత్యవర్ణం తమసస్తుపారే
సర్వాణి రూపాణి విచిత్యధీరః నామాని కృత్వాఽభివదన్యదాస్తే

మఱి ప్రాంచెనతల్ పురుషు నెప్పుడుఁగొల్చి
రెటు లెట్లు గల్పించిరి? అతని ముఖమదియేది
ఎయ్యవీతని చేతు లెయ్యవీతని తొడల్ 12
పాదము లవియగు నీ వరమ పురుషునికవఁగ

ఆవరమ్ము పురుషునికి వాక్యంబు బ్రాహ్మణుఁడు
ఆవరమ పురుషునికి హస్తముల్ క్షత్రియుఁడు
ఆవరమ పురుషునికి నగు తొడల్ వైశ్యుండు 13
అపురుషు పాదములందుండు శూద్రుఁడు పుట్టె

పురుషుమనమున నుండి పుట్టె నీ చంద్రుండు
పురుషునేత్రములనుండి పుట్టె నీసూర్యుండు
పురుషుని ముఖమున మఱి వాదము ఇంద్రుఁడు నగ్ని 14
పురుషు ప్రాణమునుండి వాదము వాయువును.

ఆపురుష నాభిలో నాకసం బుప్పతిల
పురుషుని శిరమునుండి వాదము ద్యులోకంబు 15
పురుషాంఘ్రుల భూమియు శ్రోత్రముండి దిశల్
కరుఁగ దేవత లిట్లు కల్పించి రీజగము

అఖిలరూపమ్ములను నమగ్రా నేర్పాటి
యూయూయి పిల్లంచి యువని నే ధీరుండు

ఏ పురుషుఁడు ధీరుఁడై దేవ మనుష్యాది సర్వ శరీర రూపములను నిర్మించి పేర్లుపెట్టి వ్యవహరించుచుండెనో యట్టివాఁడును సూర్యవర్ణుఁడును తమస్సును దాటియున్నట్టి యీమహాపురుషుని నే నెఱుఁగుదును. 16

ధాతా పురస్తాద్యముదాజహార, శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః।
తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పంథా అయనాయ విద్యతే।

ఎవనినిప్రజాపతి ముందుగాఁ బ్రకట మొనరించెనో, నాలుగు దిక్కులందలి ప్రాణులను, బాగుగా తెలిసిన యింద్రుఁడు ఎవ్వనిని ప్రకట మొనరించెనో ఆ పురుషుని నిట్లు తెలిసినట్టి వాఁడు అమృతుఁడగును. ఆ అమృత ప్రాప్తికి ఇది దక్క వేరేమార్గము లేదు. 17

యజ్ఞేనయజ్ఞ మయజంతదేవాః, తానిధర్మాణి ప్రథమాన్యాసన్
తేహనాకంమహిమానఃసచంతే, యత్రపూర్వే సాధ్యాఃసంతిదేవాః

ప్రాణాది దేవతలు మానస యజ్ఞముచేత యజ్ఞరూపుఁడగు ప్రజాపతిని పూజించిరి. ఆ ప్రసిద్ధమైన దర్మములు ముఖ్యము లయ్యెను. ఎచ్చట ప్రాచీనులగు సాధ్యులు దేవతలు ఉండిరో యా స్వరూపమును ఉపాసకులు పొందుదురు.

అద్భ్యః సంభూతః పృథివ్యై రసాచ్చ, విశ్వకర్మణః సమవర్తతాధి
తస్యత్వష్టా విదధద్రూపమేతి, తత్పురుషస్య విశ్వమాజానమగ్రే।

నారాయణుఁడగు జీవుఁడు నీటినుండి భూమిసారము నుండియుఁ బుట్టెను. సృష్టికర్త వలన అతఁడు అధికుండయ్యెను. ఆ నారాయణ పురుషునకు రూపమును జగదీశ్వరుఁడు కల్పించె నిట్లు ఆ జగము ప్రవర్తించుచున్నది. ఆపురుషునియొక్క యీవిశ్వము ఆదిలోపుట్టెను

వ్యవహరించె నతండె యాదిత్యవర్ణుండై
యజ్ఞ మను పేరి యంధకారము దాటి
యొసంగెడు మహాపురుషు నితని నేనెఱుంగుదును. 16

బ్రహ్మ యెవ్వని మున్ను ప్రకటంబుచేసెనో
యెల్ల దిక్కుల తెలియ నింద్రుండది తెలిపెనో
యా పురుషు నిటులెఱుంగు నతండిందె యమృతుండగు
నమృతత్వ మొంద నీక నన్య మార్గములేదు. 17

యజ్ఞ పురుషుని మనో యజ్ఞమున దేవతలు
పూజించి రాధర్మములు మొదటివై యొప్పె
నెటుఁ యాజ్యులగు సాధ్యు, లట దేవతలు గలరో
యాస్వర్గ ముపాసకులగు మహాత్ములు గాంత్రు. 18

నారాయణుని పేర నీరంబు లందిటఁ
దవని రసమునఁ బుట్టి యఖిలేశుచేఁ బెరిగె
నతనికి రూపంబు నమరిచె జగత్కర్త
యాపురుషు విశ్వంబై యాదిలో వ్యాపించె: 19

వేదాహమేతం పురుషం మహాంతం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్
తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పంథా విద్యతేఽయనాయ

సూర్యవర్ణుండును, తమస్సునకు దూరమైనట్టియు ఈ మహాపురుషుని నే నెఱుంగుదును. దానినిట్లు తెలిసినవాఁడు ఈ లోకమందే యమృతుఁడగును. అమృతప్రాప్తి కింతకంటె మఱొక మార్గములేదు. 20

ప్రజాపతి శ్చరతి గర్భే అంతః అజాయమానో బహుధా విజాయతే
తస్యధీరా, పరిజానంతి యోనిం మరీచీనాం పదమిచ్ఛంతి వేధసః

బ్రహ్మాండ రూపమైన గర్భమున మధ్యగా ప్రజాపతి రూపము ధరించి తిరుగుచుండెను. అతఁడు పుట్టుకచే అనేక విధములైన స్థావర జంగమ రూపములుగాఁ బుట్టుచున్నాఁడు. ఆ ప్రజాపతియొక్క జగత్కారణ స్వరూపమును ధీరులెఱుంగుదురు. సృష్టికర్తలగు బ్రహ్మా మరీచి అత్రి మొదలగు మహర్షుల జగత్కారణత్వ పదమును 21
కోరుదురు.

యో దేవేభ్య ఆతపతి, యో దేవానాం పురోహిత
పూర్వో యో దేవేభ్యో జాతః నమో రుచాయ బ్రాహ్మయే

ఎవఁడు దేవతలకొఱకు ప్రకాశించుచున్నాఁడో, ఎవఁడు దేవతలకు పురోహితుఁడై యుండెనో, ఎవఁడు దేవతలకంటె ముందుగనె పుట్టెనో అట్టి బ్రహ్మస్వరూపుఁడైన పరబ్రహ్మమునకు నమస్కారము 22

రుచం బ్రాహ్మ్యం జనయంతః, దేవా అగ్రే తదబ్రువన్
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్, తస్యదేవా అసన్వశే

దేవతలు సృష్టికి మొదట విద్యచే పరబ్రహ్మ చైతన్యమును ప్రాదుర్భవింపఁజేసి పలికిరి. ఓ పరమాత్మా! ఓ బ్రాహ్మణుఁడిట్లు నిన్ను 23
విధముగాఁ దెలియునో వాని వశమున సర్వదేవతలు ఉందురు.

ఆదిత్య వర్ణుండై యజ్ఞానమును దాఁటి
యొప్పఁగెడి మహాపురుషు నితని నేనెఱుఁగుదును
ఆపురుషునిఁ దెలిసి తరించెడి యమృతుఁడగు
అమృతత్వ మొంద నింకనన్య మార్గము లేదు 20

బ్రహ్మాండ గర్భమునఁ బ్రజలుఁ బుట్టఁగఁ జరించు
జనింపనివాఁడయ్యు జనించు వివిధముగ,
తన్మూల రూపంబు తగ ధీరు లెఱుఁగుదురు.
సృష్టికర్తలు బ్రహ్మ లీపురుషు నర్చించి
యుండ మరీచి మొదలగు ఋషుల పద మాశింత్రు 21

ఎవఁడు దేవతలకై యొప్పఁడఁ బ్రకాశించు
మఱిదేవతల కెవఁడు పురోహితుఁడై యుండె
దేవతల కాదియందెవ్వఁడు పుట్టెనో
యట్టితేజోరూపుఁడౌ బ్రహ్మకు నమస్సు 22

బ్రహ్మవిజ్ఞానమును బ్రాదుర్భవము చేయు
దేవతలు సృష్ట్యాది విన్నవించిరి పురుషు
నే బ్రాహ్మణుండిట్లు తెలియునో యాతత్త్వ
మతని వశమున నుందు రఖిల దేవతలు" 23

హ్రీశ్చతే లక్ష్మీశ్చపత్న్యౌ. అహోరాత్రే పార్శ్వే
నక్షత్రాణి రూపమ్ అశ్వినౌ వ్యాత్తం ఇష్టం మనిషాణ
అముం మనిషాణ సర్వం మనిషాణ,

ఓ పరమాత్మా! లజ్జాదేవతయు. లక్ష్మియు నీకు భార్యలు. రాత్రింబగళ్ళు నీ పార్శ్వములు. నక్షత్రములు నీ రూపము. అశ్విని దేవతలు తెఱవబడిన నీ ముఖము ఓ పరమాత్మా! మా కోరికను అంగీకరింపుము. ఈ లోకమునందలి గోవులు గుఱ్ఱములు మొదలగు వానినిమ్ము సమస్త కామములు నిమ్ము.

ఇతి

పురుష సూక్తః

-o-

హ్రీయు, లక్ష్మియు నీకు నీక! పత్నులుగదా

రేపవలు పార్శ్వములు; రూపు నక్షత్రములు:

అశ్వినీ దేవతలు వ్యాత్తమై వెలుగుదురు

మాకిష్టమగు జ్ఞాన మది ప్రసాదింపుమీ

ఈలోకమునం గల్గు నిధి ప్రసాదింపుమీ

వేయేల సర్వంబు విభు! ప్రసాదింపుమీ 24

ఇది

పురుష సూక్తము

—o—

ఓమ్

హరిః ఓమ్

# మంత్రపుష్పః

ధాతాపురస్తాద్యముదాజహార, శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః
తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పంథా అయనాయ విద్యతే

ఎవనిని ప్రజాపతి ముందుగాఁ బ్రకటము చేసెనో, నాలుగుదిక్కులను అందలి ప్రాణులను బాగుగాఁ దెలిసిన యింద్రుఁడు ఎవ్వనిని ప్రకట మొనరించెనో, ఆపురుషుని నిట్లు తెలిసినవాఁడు అమృతుం డగును అమృత ప్రాప్తి కింతకంటె వేఱొకమార్గములేదు.

సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం ప్రభుం

వేలకొలఁది తలలు గలవాఁడై, సర్వేంద్రియములు గలవాఁడై, జగ ద్రూపుఁడై, ప్రభువై యున్న యా దేవుని ధ్యానింపవలయును

విశ్వతః పరమం నిత్యం, విశ్వం నారాయణం హరిం
విశ్వమే వేదం పురుష, స్తద్విశ్వముపజీవతి

విశ్వము కంటె గొప్పవాడును, నిత్యుఁడును, విశ్వాత్ముఁడును నిత్యయుండుండు వాఁడును, పాపహారుఁడును నైన దేవుని ధ్యానింప వలెను. ఈ ప్రపంచమంతయును బురుషుఁడె. ఆ పురుషుఁడు వ్యవహారము కొఱకు ఆవిశ్వము నాశ్రయించి యుండెను.

ఓమ్

హరిః ఓమ్

# మంత్రపుష్పము

బ్రహ్మ యెవ్వని మున్ను బ్రకటంబు చేసెనో
ఎల్లదిక్కుల తెలియు నింద్రుఁ డెది తెలిపెనో
యాపురుషు నిటు తెలుఁగునతఁ డిందె యమృతుఁడగు
అమృతత్వ మొంద నిఁక నన్య మార్గము లేదు. 1

వేలశిరములవాని వెలుఁగొందువానిని
ఎల్లకన్నులవాని నెల్లశుభ మిడువాని
నిఖిలాత్ముఁడై నిత్య సెం పొందు నక్షరున్
అత్యంత నిజ దేవు ధ్యానింపఁగావలయు. 2

ఎల్లవాఁటికవాని నెపు డుండు విశ్వాత్ము
నఘహరున్ జలవాసు ధ్యానింపఁగా వలయు
విశ్వ మంతయును నీపరమపురుషుండె
వ్యవహారమున కాతఁ డాశ్రయించెను జగము

పతిం విశ్వస్యాత్మేశ్వరం, శాశ్వతం శివమచ్యుతం
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం

విశ్వమునకుఁ బ్రభువును జీవులకీశ్వరుఁడును, శాశ్వతుఁడును, శుభకరుఁడును, నాశరహితుఁడును, బాగుగాఁ దెలిసికొనఁ దగినవాఁడును, విశ్వాత్ముఁడును, అన్నిటికాధారమైన వాఁడును నగు నారాయణుని ధ్యానింపవలెను. 4

నారాయణః పరంబ్రహ్మతత్త్వం నారాయణః పరః
నారాయణః పరోజ్యోతిరాత్మా నారాయణః పరః
నారాయణుఁడె పరబ్రహ్మము. నారాయణుఁడె పరతత్త్వము
నారాయణుఁడె పరంజ్యోతి, నారాయణుఁడె పరమూర్తి. 5

యచ్చ కించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేపి వా
అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః

ఏ యీజగత్తంతయుఁ గానఁబడుచున్నదో వినఁబడుచున్నదో అది యంతటి లోపల పైని నారాయణుఁడు వ్యాపించియుండెను. 6

అనంతమవ్యయం కవిం సముద్రేంతం విశ్వశంభువం
పద్మకోశప్రతీకాశం, హృదయం చాప్యధోముఖం.

అంతులేనట్టియు నాశములేని, అన్ని దెలిసిన సంసార సముద్రము చివరనున్న విశ్వమునకుఁ గారణమైన నారాయణుని నుపాసింపుఁడు. ఆనారాయణునికి స్థానమైన హృదయము తామర పువ్వులోని మధ్యభాగమువలె నున్నది. అది క్రిందికై యున్న ముఖ ముగలది.

అఖిలేశు శివుని నఖిలాత్మ నచ్యుతున్
శాశ్వతున్ శంకరుని నత్యంతవిజ్ఞేయు
అఖిలంబునకును గతి నాధారుఁ డగువాని
నారాయణున్ దేవు నాత్మ ధ్యానింపవలె 4

ప్రభువు నారాయణుండె పరమైన బ్రహ్మంబు
ప్రభువు నారాయణుండె పరమైన తత్త్వంబు
ప్రభువు నారాయణుండె పరమైన జ్యోతియౌ
ప్రభువు నారాయణుండె పరమైన యాత్మయు 5

ఈ జగం బందున్న దేదేది కనబడునో
ఈ జగం బందున్న దేదేది వినబడునో
అది యంతయును గూడ నటుఁబైని లోలోన
వఱలి నారాయణుండె వ్యాపించి యుటుండె 6

అవికారు నవ్యయుని భవజలధి తారకున్
నిఖిలజ్ఞు శంకరుని నిల ధ్యానింపుఁడు
తనువునకు స్థాన మౌ హృది యధోముఖ మౌచుఁ
బద్మకోశమువోలె బాగుగా విడియుండు 7

అధోనిష్ట్యా వితస్త్యాంతే నాభ్యా ముపరి తిష్ఠతి

జ్వాలం మాలాకులం భాతి, విశ్వస్యాయతనం మహత్

కంఠమునకుఁ గ్రిందుగా నాభికిపైని పండ్రెండు అంగుళముల పైని ఆ హృదయము గలదు. అది జ్వాలమాలలతోఁ బ్రకాశించు చున్నది. అది సర్వజగత్తునకు నివాసమైనది.

సంతతం శిరాభిస్తు లంబత్యాకోశ సంనిభం

తస్యాంతే సుషిరం సూక్ష్మం తస్మిఁత్సర్వం ప్రతిష్ఠితం

నాడులచే వ్యాపింపబడినదై తామర మొగ్గవలె ఆ హృదయకమలము శరీరమధ్య అధోముఖమై వ్రేలాడుచున్నది. దాని సమీప మందు సూక్ష్మమైన సుషుమ్నయను రంధ్రము గలదు. ఆరంధ్ర మందు సమస్తజగములు ఆశ్రయించియున్నవి.

తస్యమధ్యే మహానగ్ని, ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః

సో గ్ర భు గ్విభజ స్తిష్ఠన్నాహారమజరః కవిః

దానియందు గొప్ప యగ్నిగలదు. అది యనేకజ్వాలలతో నిండినదై అన్నివైపుల వ్యాపించిన ముఖములుగలదై యున్నది. అది మొదట వచ్చిన యాహారమును తినునదై ఆహారమును అన్ని యవయవములకుఁ బంచుచున్నదై, జీర్ణము చేయుచుఁ దాను మాత్రము జీర్ణముగాక సర్వమును దెలిసినదై యుండును.

సంతాపయతి స్వందేహ మాపాదతల మస్తకం

తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితా

నాభికిఁ బదియు రెం డంగుళంబులపైని
గంఠమున క్రిందుగాఁ గలదు హృదయం బచట
జ్వాలమాలికలతో జ్వలియించు చున్నదై
అది యన్నిటికి గొప్పయాశ్రయం బయి యుండు 8

ఆ హృదయకమలంబు వ్యాప్తమై నాడులన్
దమ్మిపువుమొగ్గవలెఁ దమమధ్య వ్రేలాడు
దానిదట సూక్ష్మమై దనరు రంధ్రము గలదు
దానియం దఖిలంబు నాశ్రయించియె యుండె 9

దానినడుమను గొప్పదౌ నగ్ని చెలు వారు
అది బహుజ్వాలలన్ హృదియెల్ల వ్యాపించు
అది మొదట, దిని యన్న మన్నింటికిని బంచి
తాను శీర్ణము గాక జ్ఞానియై యుండుంతు 10

చరణముల్ మొదలుకొని శిరముదాఁకను గల్గు
నఖిల మౌదేహమం దది తాపమును గూర్చు

అది కాళ్ళు మొదలుకొని తలవఱకుఁగల దేహమువంతను సంతాపపఱచును. దానిమధ్య సూక్ష్మమై సుషుమ్నా నాడిద్వారా బ్రహ్మరంధ్రము వఱకుఁ బై కిపోయెడి యొక అగ్నిజ్వాల గలదు.

నీలతోయద మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా
నీవారశూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా

ఆయగ్నిశిఖ నీలి మబ్బులమధ్య మెఱయు మెఱుపుఁ దీగ వలె ప్రకాశించుచున్నది. వరి ముల్లుకొనవలె సన్ననిదై పచ్చనిదై మిక్కిలియణువై ప్రకాశించుచున్నది. 12

తస్యాః శిఖాయామధ్యే పరమాత్మా వ్యవస్థితః
సబ్రహ్మ సశివః సేంద్రః సోఽక్షరః పరమః స్వరాట్

ఆ యగ్నిశిఖ మధ్య పరమాత్మ యున్నాఁడు. అతఁడే బ్రహ్మ, అతఁడే శివుఁడు. అతఁడే యింద్రుఁడు. అతఁడే నాశరహితుఁడైన బ్రహ్మము. అతఁడె తనకుఁదాను రాజగు పరమేశ్వరుఁడు. 13

యోఽపాం పుష్పం వేద, పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి
చంద్రమా వా అపాం పుష్పం పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్
భవతి య ఏవం వేద

ఎవఁడు నీళ్ళ యొక్క పుష్పమును (సారమును) ఎఱుఁగునో వాఁడు పుష్పములుగలవాఁడు సంతతిగలవాఁడు పశువులుగలవాఁడు అగును. చంద్రుఁడే నీళ్ళకు పుష్పము. ఎవఁడిట్లు ఎఱుఁగునో వాఁడు పుష్పవంతుఁడు సంతతికలవాఁడు. పశువులుగలవాఁడ వగును. 14

23

దానిమధ్యము సూక్ష్మమైనదై పైపైకిఁ
బోవు నొకవహ్నిశిఖ వెలుపారి యుండుండు 11

ఆయగ్నిశిఖ నీల మైనమబ్బులమధ్య
మెఱుపుఁ దీఁగయుఁబోలె మిలమిల లాడు
వరిముల్లుకొనవోలెఁ బచ్చనై సన్ననై
సూక్ష్మ మౌనణువంత సొంపు లొల్కుచు నుండు 12

ఆయగ్నిశిఖమధ్య నలరారుఁ బరమాత్మ
ఆతండె యాబ్రహ్మ యాతండె యాశివుఁడు
ఆతండె యింద్రుండు నాతండె శాశ్వతుఁడు
ఆతండె తనుఁదాన యఖిలేశుఁ డగురాజు 13

ఎవ్వాఁడు నీటిపువు నెఱుఁగునో యాతండు
బహుపుష్పముల సుతులఁ బశువులను వర్ధిల్లు
చంద్రుండె నీటిపువు సరిగ నిటు గనువాఁడు
బహుపుష్పముల సుతులఁ బశువులను వర్ధిల్లు 14

24



యోఽపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి

అగ్నిర్వా అపా మాయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటియొక్క యాశ్రయము నెఱుఁగునో వాఁడు ఆశ్రయము గలవాఁడు అగును. అగ్నియే నీటికాశ్రయము. ఇట్లు తెలిసినవాఁడు ఆశ్రయము గలవాఁడగును. 18

యోఽగ్నేరాయతనం వేద ఆయతనవాన్ భవతి ఆపోవా

అగ్నే రాయతనం ఆయతనవాన్ భవతి య ఏవం వేద ఇతి

ఎవఁడు అగ్నికి ఆశ్రయము నెఱుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. నీళ్ళే అగ్నికి ఆశ్రయము. ఇది తెలిసినవాఁడు ఆశ్రయము గలవాఁడగును. "ఆపోవా ఇదమాసన్ సలిలమేవ" ఈ నీరే మొదట నీరై యుండెను అను శ్రుతినిబట్టి నీళ్ళు అగ్నికి ఆశ్రయముగాఁ జెప్పఁబడెను. 17

ఇట్లే తరువాతి వానియందును తెలియునది

యోఽపామాయతనం వేద ఆయతనవాన్ భవతి

వాయుర్వా అపామాయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికి ఆశ్రయమును ఎఱుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. వాయువే నీటికి ఆశ్రయము. ఇట్లు తెలిసిన వాఁడు ఆశ్రయము గలవాఁడగును. 8

యో వాయోరాయతనం వేద ఆయతనవాన్ భవతి

ఆపోవై వాయోరాయతనం వేద ఆయతనవాన్ భవతి

నీటిపువ్వు—నీటికి పువ్వువలె సారమైన దని భావము. చంద్రుఁడు అమృతమయుఁడు అమృతము జలకార్యము కనుక చంద్రుఁడు నీటిపువ్వుగా వర్ణింపఁబడెను.

ఎవ్వాఁడు నీటిగృహ మెఱుఁగునో యాతండు
ఏ స్థానమందైన గృహముగల వాఁ డౌను
అగ్నియు నీటిగృహ మది యిట్లు గనువాఁడు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను 15

ఎవ్వాఁడు వహ్నిగృహ మెఱుఁగునో యాతండు
ఏస్థానమం దైన గృహము గలవాఁ డౌను
ఉదకమే యగ్నిగృహ మిది యిట్లు గనువాఁడు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను 16

వివ:— నీళ్ళు అగ్నికి కారణ మగుటవలన బ్రహ్మాండ మందలి పైని గనిపించు నగ్నికి గృహముగాఁ జెప్పఁబడెను. అట్లు నీళ్ళు అగ్ని పరస్పరాశ్రయములై యుండునని భావము ఇట్లే తరువాతి వానియందును తెలియవలెను.

ఏవాఁడు వాయుగృహ మెఱుఁగునో యాతండు
ఏస్థానమం దైన గృహము గలవాఁ డౌను
వాయువే జలగృహం బది యిట్లు గనువాఁడు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను 17

ఎవఁడు వాయువునకు ఆశ్రయమునెఱుఁగునో వాఁడు ఆశ్రయము గలవాఁడగును. నీళ్ళు గాలికి ఆశ్రయము అట్లు తెలియువాఁడు ఆశ్రయము గలవాఁడగును. 18

యోఽపామాయతనం వేద ఆయతనవాన్ భవతి
అసౌ వై తపన్న అపామాయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికి ఆశ్రయ మెఱుఁగునో వాఁడు ఆశ్రయముగల వాఁడగును. ఈ సూర్యుఁడె నీటికి ఆశ్రయము అట్లు తెలిసినవాఁడగును. ఈ సూర్యుఁడె నీటికి ఆశ్రయము అట్లు తెలిసినవాఁడు ఆశ్రయము గలవాఁడగును. "ఆదిత్యాజ్జాయతే వృష్టిః" సూర్యుని వల్ల వర్షము కురియును" అను శ్రుతినిబద్ధ యట్లు చెప్పఁబడెను. 19

యోఽముష్య తపత ఆయతనం వేద ఆయతనవాన్ భవతి
ఆపో వా అముష్య తపత ఆయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు సూర్యుని ఆశ్రయమును ఎఱుఁగునో వాఁడు ఆశ్రయము గలవాఁడగును. నీళ్ళు ఈ సూర్యునికి ఆశ్రయము అట్లు తెలిసినవాఁడు ఆశ్రయముగలవాఁడగును. 20

యోఽపామాయతనం వేద ఆయతవాన్ భవతి
చంద్రమా వా అపామాయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికాశ్రయమును ఎఱుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. చంద్రుఁడె నీటికి ఆశ్రయము. అది తెలిసినవాఁడు ఆశ్రయము.

ఎవ్వాఁడు వాయుగృహ మెరుఁగునో యాతండు
ఏ స్థానమందైన గృహము గలవాఁడౌను
ఉదకమే వాయు గృహ మిది యిట్లు గనువాఁడు
ఏస్థానమందైన గృహము గలవాఁడౌను 18

ఎవ్వాఁడు శీతగృహ మెరుఁగునో యాతండు
ఏస్థానమందైన గృహము గలవాఁడౌను
ఈ సూర్యుఁడె జలగృహ మిది యిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁడౌను 19

ఎవ్వఁ డీసూర్యగృహ మెరుఁగునో యాతండు
ఏస్థానమందైన గృహము గలవాఁడౌను
ఉదక మీసూర్యగృహ మిది యిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁడౌను 20

ఎవ్వాఁడు శీతగృహ మెరుఁగునో యాతండు
ఏస్థానమందైన గృహము గలవాఁడౌను
చంద్రుండె శీతగృహ మందిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁడౌను 21

యశ్చంద్రమస ఆయతనం వేద ఆయతనవాన్ భవతి
ఆపో వై చంద్రమస ఆయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు చంద్రునికి ఆశ్రయము తెలుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. నీళ్ళే చంద్రునికి ఆశ్రయము ఇట్లు తెలిసినవాఁడు ఆశ్రయముగలవాఁడగును. 22

యోఽపామాయతనం వేద ఆయతనవాన్ భవతి
నక్షత్రాణి అపామాయతనం ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికి ఆశ్రయము తెలుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. నక్షత్రములె నీటికి ఆశ్రయము ఇట్లు తెలిసిన వాఁడు ఆశ్రయముగలవాఁడగును. 23

యో నక్షత్రాణామాయతనం వేద ఆయతనవాన్ భవతి
ఆపో వై నక్షత్రాణామాయతనం వేద ఆయతనవాన్ భవతి

ఎవఁడు నక్షత్రముల యాశ్రయము తెలుఁగునో వాఁడు ఆశ్రయముల వాఁడగును. నీళ్ళే నక్షత్రముల కాశ్రయము. ఇట్లు తెలిసిన వాఁడు ఆశ్రయముగలవాఁడగును 24

యోఽపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి
పర్జన్యో వా అపామాయతనం, ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికి ఆశ్రయమెఱుఁగునో వాఁడు ఆశ్రయము గల వాఁడగును. మేఘమే నీటికాశ్రయము, ఇట్లు తెలిసినవాఁడు ఆశ్రయము గలవాఁడగును. 25

ఎవ్వఁ డీచంద్రుగృహ మెఱుఁగునో యాతండు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను
ఉదకమే చంద్రుగృహ మిదియిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁడౌను 22

ఎవ్వాఁడు నీతిగృహ మెఱుఁగునో యాతండు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను
శారతే జలగృహము తగ నిట్లు గనువాఁడు
ఏ స్థానమం దైన గృహము గలవాఁడౌను 23

ఎవఁడు తారల గృహం బెఱుఁగునో యాతండు
ఏస్థానమందైన గృహము గలవాఁ డవును
నీళ్ళ తారలగృహమ్మిది యిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁడవును. 24

ఎవ్వాఁడు నీతిగృహం బెఱుఁగునో యాతండు
ఏ స్థానమం దైన గృహము గలవాఁ డౌను
మట్టి నీటికి గృహం బది యిట్లు గనువాఁడు
ఏస్థానమం దైన గృహము గలవాఁడౌను. 2

యః పర్జన్యస్యాయతనం వేద, ఆయతనవాన్ భవతి
ఆపో వై పర్జన్యస్యాయతనం, ఆయతనవాన్ భవతి

ఎవఁడు మేఘమునకు ఆశ్రయ మెఱుఁగునో వాఁడు ఆశ్రయము గలవాఁడగును. మేఘమే నీటికాశ్రయము. అట్లు తెలిసిన వాఁడు ఆశ్రయము గలవాఁడగును 26

యో ఽపామాయతనం వేద, ఆయతనవాన్ భవతి
సంవత్సరో వా అపామాయతనం, ఆయతనవాన్ భవతి

ఎవఁడు నీటికి ఆశ్రయము మెఱుఁగునో వాఁడు ఆశ్రయము గలవాఁడగును. సంవత్సరమె నీటికి ఆశ్రయము, అట్లు తెలిసినవాఁడు ఆశ్రయము గలవాఁడగును. 27

యః సంవత్సరస్యాయతనం వేద ఆయతనవాన్ భవతి
ఆపో వై సంవత్సర స్యాయతనం వేద ఆయతనవాన్ భవతి

ఎవఁడు సంవత్సరము యొక్క యాశ్రయమును ఎఱుఁగునో వాఁడు ఆశ్రయముగలవాఁడగును. నీళ్ళే సంవత్సరమునకు ఆశ్రయము. అట్లు తెలిసిన వాఁడు ఆశ్రయము గల వాఁడగును. 28

యో ఽప్సు నావం ప్రతిష్ఠితాంవేద ప్రత్యేవతిష్ఠతి
ఇమేలోకా అప్సు ప్రతిష్ఠితాః తదేషా ఽభ్యనూక్తా

ఎవఁడు నీళ్ళలో స్థిరముగానున్న నావను తెలిసికొనునో వాఁడు ప్రతిష్ఠ గలవాఁడగును. ఈ భూరాదిలోకములు నీళ్ళయందు నావవలె స్థిరములై యున్నవి, ఈ యొక్క నీళ్ళు సర్వాధారమైన వని చెప్పునది. 30

ఎవఁడు మిత్రుల గృహం బెఱుఁగునో యాతండు
ఏస్థానమందైన గృహము గలవాఁ డౌను
నిక్క మిత్రులగృహం బిది యిట్లు గనువాఁడు
ఏ స్థానమందైన గృహము గలవాఁ డౌను. 26

ఎవ్వాఁడు నీటిగృహం బెఱుఁగునో యాతండు
ఏస్థానమం దైన గృహము గలవాఁడౌను
వత్సరమె జలగృహం బది యిట్లు గనువాఁడు
ఎవ్వాఁడు నీటిగృహం బెఱుగునో యాతఁడు
ఏస్థానమందైన గృహము గలవాఁ డౌను
వత్సరమె జలగృహం బది యిట్లు గనువాఁడు
ఏస్థానమం దైన గృహము గలవాఁ డౌను 27

ఎవఁడు వత్సరగృహం బెఱుఁగునో యాతండు
ఏస్థానమం దైన గృహము గలవాఁ డౌను
నిక్క వత్సరగృహం బిది యిట్లు గనువాఁడు
ఏస్థానమందైన గృహము గలవాఁ డౌను 28

ఎవఁడు నీళ్ళను స్థిరత నెసఁగునావ నెఱుంగు
వాఁడు లోకంబులోఁ బలుప్రతిష్ఠలఁ గాంచు
భూరాదిలోకముల్ నీరముల స్థిరము లగు
విదియె యామర్మము నెఱిఁగించుబుఋక్కి 29

కింతద్విష్ణో ర్బలమాహుః కాదీప్తిః కిం పరాయణం
ఏకోయద్ధారయద్దేవః రేజతీ రోదసీ ఉభే

ఆ సర్వవ్యాపియైన వాని బలమేది యని యందురు. ఏది దీప్తి ఏది గొప్పది. ప్రకాశించుచున్న భూలోక స్వర్గలోకములను రెంటిని దేవుఁడొక్కఁడు ఎట్లు ధరించెను.

వాతాద్విష్ణో ర్బలమాహుః అక్షరాద్దీప్తి రుచ్యతే
త్రిపదాద్ధారయద్దేవ యద్విష్ణోరేకముత్తమం

సర్వవ్యాపి యగు వాయువువల్ల బలముగలుగు నందురు. అక్షర స్వరూపమువల్ల దీప్తి కలుగునని చెప్పఁబడుచున్నది. మూఁడవ పాదమైన యాకాశమువల్ల దేవుఁడు ధరించుచున్నాఁడు. ఆ విష్ణువుయొక్క లోకమొక్కటే యుత్తమమైనది. 31

రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే
నమో వయం వై శ్రవణాయ కుర్మహే
స మే కామాన్ కామ కామాయ మహ్యం
కామేశ్వరో వై శ్రవణో దదాతు, కుబేరాయ
వైశ్రవణాయ మహా రాజాయనమః

రాజాధిరాజును బలవంతముగా అందఱ లాభములను అష వాఁడును అన్నిటిని వినువాఁడును నగునారాయణునికి నమస్కారము మేము చేయుచున్నాము. కామముల కీశ్వరుఁడై యతఁడు కామములఁగోరు నాకు కోరికల నిచ్చుఁగాక. కుబేర రూపుఁడును అన్నిటిని వినుశక్తి మహారాజునకు నమస్కారము. 32

విశ్వమున్ వ్యాపించు విష్ణుబల మిది యంద్రు
ఏది యాకసదీప్తి యీలోక ముత్తమము
బాలుకోర వెలు గొందు భూలోకమున్ దినము
నీదేవుఁ డొక్కడే యిట్టులన్ ధరియించె 30

వాయుచే విష్ణునకు బలము గల్గు నటంద్రు
అక్షరపురాషతే నాదిశక్తి యగు నంద్రు
త్రిపద మాక్రమించితే దేవుఁ డన్నిటిఁ దాల్చు
విష్ణులోకం బొందె విశ్వమున నుత్తమము 31

రాజాధిరాజ లగుదుఁ బ్రజల శాసకుఁడగుదు
క్రతుల విష్ణుదేవునికి జోహార్లు సేయుదుము
కామపతి వై శ్రమముఁ దీరాడు గోర్కి విడు
వై శ్రవణుండు కుబేర వరమునకై జోహారు 32

ఓం। ఓం తద్బ్రహ్మ ఓం తద్వాయుః ఓం తదాత్మా
ఓం తత్సత్యం ఓం తత్పురోర్నమః
అంతశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు

వేదాంత వేద్యమైన వస్తువే బ్రహ్మము. అదే వాయువు, అదే జీవాత్మ. అదే సత్యము. జగత్కారణమగు దానికి నమస్కారము. అది విశ్వమూర్తులు ధరించిన సర్వభూతములందు హృదయ గుహయందుఁ జరించును 33

త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వ మింద్రస్త్వం
విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతి స్త్వం తదాపః

నీవే యజ్ఞమవు. నీవే వషట్కారమవు, నీవే యింద్రుఁడవు. నీవే రుద్రుఁడవు. నీవు విష్ణువవు నీవు బ్రహ్మవు. నీవు ప్రజాపతివి నీవె యీ నద్యాదులందలి నీరమవు. 34

ఆపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్

నీవె సముద్రాదులందలి నీరమవు. నీవె సూర్యాది జ్యోతిస్సవు నీవె మధురాది రసమవు. నీవె యమృతమవు. నీవె వేదమవు, నీవె భూర్భువస్సువములనెడి మూఁడులోకములును నీవె ఓంకారమవును. 35

ఈశాన స్సర్వ విద్యానా మీశ్వర స్సర్వ భూతానాం బ్రహ్మాధిపతిః
బ్రహ్మణోఽధిపతి ర్బ్రహ్మ శివోమే అస్తు సదాశివోమ్

ఆదేవుఁడే సర్వ విద్యల కీశ్వరుఁడు సర్వప్రాణుల కీశ్వరుఁడు వేదమునకు రక్షకుఁడు హిరణ్యగర్భునికి ప్రభువు అట్టి బ్రహ్మ నాకు శాంతుఁడగుఁగాక. నేను ఎప్పుడును శివుఁడనగుదును. 36

ఓమె యా బ్రహ్మంబు ఓమె యా వాయువును
ఓమె యా జీవుండు ఓమె యా సత్యంబు
ఓమె యా సర్వంబు ఓం అదికి నమస్సు
అది విశ్వరూపులో ప్రాణులన్ హృదిఁదిరుఁగు 33

నీవె యా యజ్ఞమవు నీవె వషట్కార
నీవె యా యింద్రుఁడవు నీవె యా రుద్రుఁడవు
నీవె యా విష్ణువవు నీవె యా బ్రహ్మవున్
నీవె ప్రజాపతివి నీవె నదినీరమవు 34

నీవె సముద్రుఁడవు నీవె యా జ్యోతివిన్
నీవె యా రసమవున్ నీవె యా యమృతమవు
నీవె యా బ్రహ్మమవు నీవె భూర్భువముఖము
నీవె సువర్లోక నీవె యోంకారమవు 35

అతఁడెల్ల విద్యలకు నధిపుఁడై యున్నాఁడు
అతఁడెల్ల ప్రాణులను నధిపుఁడై శాసించు
అతఁడె శ్రుతి పాలకుఁడు నతడె బ్రహ్మకు ప్రభువు
ఈ బ్రహ్మ శివ మిదుత మే నోం సదాశివుఁడ 36

తద్విష్ణోః పరమంపదం సదా పశ్యంతి సూరయః
దివీవ చక్షురాతతం తద్విప్రాసో విపన్యవో
జాగృవాంసః సమింధతే విష్ణోర్యత్పరమంపదం

ఆకాశమందు వ్యాప్తమై యున్న జ్యోతిని వలె ఆ విష్ణువు యొక్క పరమపదమును ఎల్లప్పుడు విద్వాంసులు చూచుచున్నారు ఆ విద్వాంసులు కష్టములు లేనివారై జాగరూకులై విష్ణువుయొక్క యా పరమపదమును పొందుదురు.

ఋతం సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణ పింగళం
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమోనమః

వ్యావహారికమైన సత్యరూపమును పరబ్రహ్మమును పురుషుడును కృష్ణవర్ణము పింగళ వర్ణమును గలవాఁడై ఊర్ధ్వరేతస్కుఁడై విరూపాక్షుఁడునై యా పార్వతీ పరమేశ్వర రూపబ్రహ్మము ఉన్నది. అట్టి ఈశ్వరరూపునికి నమస్కారము నమస్కారము.

నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి
తన్నో విష్ణుః ప్రచోదయాత్

అట్టి నారాయణునిఁ దెలిసికొందము. అట్టి వాసుదేవుని ధ్యానింతుము. ఆపైన మమ్ము విష్ణువు జ్ఞానధ్యానములందు ప్రోత్సహించును గాక.